IN THE COURT OF THE HON`BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
A.S.NO. 13 OF 2019
IN
O.S. NO. 41 OF 2010
Between:
KAPIL CHIT FUNDS PVT LTD, HUZURABAD Branch
...Appellant / Plaintiff
AND
E. SURENDER & Others ...
Plaintiff / Defendants
SUIT NOTICES THROUGH PUBLICATION
D1. Elkapally Surender, S/o. Anandam, Age: 23 Years, Occ: Agriculture, H.NO. 1124, Pothireddypeta, Mdl: Huzurabad, Dist: Karimnagar.
D2. Nalugonda Kumuraiah, S/o. Posham, Age: 45 Years, Occ: Coal Filler, O/o KK-5 Incline, Mandhamarri, R/o. H.NO. 17 Shanthikani, Bellampally, District: Manchirial
D3. Kondapakala, Devaiah, S/o. Ramaiah, Age: 52 Years, Occ: Coal Filler, Mandhamarri, R/o. H.No.113, Shanthikani, Bellampally, District: Manchirial.
D5. Nampally Srinivas, S/o. Rajaiah, Age: 35 Years, Occ: Branch Manager, O/o. Kapil Chit Funds Pvt. Ltd, Godhavarikhani, District:Karimnagar.
Please take notice that the plaintiff in the above case filed a suit against you for recovery of the suit amount and the same is posted. On **05/07/2024** for your appearance, you are hereby summoned to appear on **05/07/2024** at 10:30 A.M before the Hon'ble court in person or through advocate, otherwise the case will be decided in your absentee.
(BY ORDER OF THE COURT)
Sd/- G. SAMMI REDDY
ADVOCATE FOR PLAINTIFF, HUZURABAD

IN THE COURT OF THE HON`BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
A.S.NO. 15 OF 2019
IN
O.S. NO. 26 OF 2007
Between:
KAPIL CHIT FUNDS PVT LTD, HUZURABAD Branch
...Appellant / Plaintiff
AND
S.K. SARAFRAJ ALI & Others ...
Plaintiff / Defendants
SUIT NOTICES THROUGH PUBLICATION
D2. Haridas, gopal Swamy, S/o. Venkataiah, Age : 55 Years Occ: Police Constable. P,C NO. 653, Saidapoor R/o. Vill: Malangoor, Mdl: Shankarapatnam, Dist: Karimnagar.
D3. MD Mahaboob Ali, S/o Aleesha, Age: 42Years Occ: Police Constable P.C NO. 1559, PS Jmmikunta, R/o Poampally Village of L.M.D, Thimmapur Village, and Mndl: Karimnagar Dist.
D4. Sri. Deeti Ramaswamy, S/o. Rajaiah, Age: 32 Years, Occ: Asst. Sub-Inspector, Elkathurthy, R/o. Q.No.14, Police Quarters, Po & Mdl: Elkathurthy, Dist: Karimnagar.
D5. Shika,venkanna. S/o, Rajaiah, Age:32Years, Occ: Police-constable, P.CNO. 1782, Veenavanka, R/o. H.No.13-40, Kothapally village of, Bheemadevarapally, Karimnagar District.
Please take notice that the plaintiff in the above case filed a suit against you for recovery of the suit amount and the same is posted. On **12/07/2024** for your appearance, you are hereby summoned to appear on **12/07/2024** at 10:30 A.M before the Hon'ble court in person or through advocate, otherwise the case will be decided in your absentee.
(BY ORDER OF THE COURT)
Sd/- G. SAMMI REDDY
ADVOCATE FOR PLAINTIFF, HUZURABAD

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
★**I JUBARTHI GANGARAJ,** R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as **JUMBARTHI GANGARAJU W/o. JUMBARTHI LAXMINARAYANA.** NTK-319915

CHANGE OF NAME
★**I JUBARTHI NARSAIAH,** R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as **JUMBARTHI NARSAIAH W/o. JUMBARTHI LAXMAIAH.** NTK-319917

CHANGE OF NAME
★**I JUBARTHI LAXMINARAYANA,** R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as **JUMBARTHI LAXMINARAYANA S/o. JUMBARTHI NARSAIAH.** NTK-319916

CHANGE OF NAME
★**I MUSKU PAVANI @ KUNTA GANGALAXMI** H.No. 8-26, GOLLAPALLY, JAGTIAL, TG Before Marriage **KUNTA GANGALAXMI** After Marriage changed my name as **MUSKU PAVANI W/o. KARUNAKAR REDDY.** NTK-319914

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అభివృద్ధి పనులను పూర్తి చేయండి

- కలెక్టర్ పమేలా సత్పతి
- హౌసింగ్‌బోర్డ్‌కాలనీ ప్రభుత్వ స్కూల్‌లో పనుల పరిశీలన

హౌసింగ్‌బోర్డు కాలనీ స్కూల్‌లో పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, జూన్ 13 : ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో సత్వరమే పూర్తిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనులను గురువారం కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, టాయిలెట్స్ నిర్మాణం, తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్ సరఫరా తదితర పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థు లతో మాట్లాడారు. బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చామని పేర్కొన్నారు. జూలైలో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు షూస్ అందిస్తామని వెల్లడించారు. ఉపాధ్యాయుల హా జరు, అభివృద్ధి పనుల వివరాలను హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. డీఈవో జనార్దన్‌రావు, ఎంఈవో మధుసూదనాచారి ఉన్నారు.

ఆర్‌అండ్‌బీ అధికారులపై ఆగ్రహం

- సర్వసభ్య సమావేశంలో నేలపై కూర్చొని ఎంపీటీసీ స్వప్న నిరసన
- సంఘీభావం తెలిపిన సభ్యులు


సర్వసభ్య సమావేశంలో నేలపై కూర్చొని నిరసన తెలుపుతున్న ఎంపీటీసీ స్వప్న

చిగురుమామిడి, జూన్ 13: రోడ్డు పనుల నిర్వహణలో ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎంపీటీసీలు మండిపడ్డారు. గురువారం చిగురుమామిడి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ స్వప్న నేలపై కూర్చొని నిరసన తెలిపారు. ఆమెకు పలువురు సభ్యులు మద్దతు తెలిపారు. ఇందుర్తి నుంచి సుందరగిరి గాగిరెడ్డిపల్లి వైపు చేస్తున్న రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయాలన్నారు. జాప్యం చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వీరికి ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్‌రెడ్డి సర్ధిచెప్పడంతో విరమించారు. అలాగే ఈ సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలను లేవనెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను నాణ్యతగా చేయడంలేదని ప్రస్తావించారు. ఈ విషయంలో అమ్మ ఆదర్శ కమిటీలు చొరవ చూపాలని కోరారు. ముల్కనూర్‌లో లూజ్‌వైర్లను సరిచేయాలని విజ్ఞప్తిచేశారు.

అందరి సహకారంతో అభివృద్ధి..

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతోనే మండలాభివృద్ధికి కృషి చేశామని చెప్పారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సైతం విరివిగా నిధులు మంజూరు చేసి సహకరించారని పేర్కొన్నారు. ఇది చివరి సమావేశం కావడంతో పలువురు సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. జడ్పీటీసీ గీకురు రవీంద్ మాట్లాడారు. వ్యక్తిగత ద్వేషాలకు తావులేకుండా అభివృద్ధిపై దృష్టి సారించామని అన్నారు. అధికారులతో సమన్వయంతో పనిచేశామన్నారు. సమావేశంలో ఎంపీడీవో భాషం మధుసూదన్, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీటీసీలు పెసరి జమున, అందే స్వప్న, కొత్తూరు సంధ్య, మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, ఏలేటి రవీందర్ రెడ్డి, పీఆర్ డీఈ రవికుమార్ పాల్గొన్నారు. సమావేశం మందిరంలో 10 జీపీఏ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని దాసరి సిరివైష్ణవి, కళాశాల ప్రిన్సిపాల్ కోడిమ్యాల శ్రీనివాస్‌ను ఎంపీపీ, సభ్యులు అభినందించారు. మున్ముందు మరింతగా రాణించాలని అభిలషించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాణి

శంకరపట్నం, జూన్ 13: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీటీసీ జంగిలి సంపత్ అన్నారు. గురువారం మండలంలోని ఎరడపల్లి హై స్కూల్‌లో ఉపాధ్యాయులతో కలిసి యూనిఫాంలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని సూచించారు. ఇక్కడ హెచ్ఎం, వీవో, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్కూళ్లల్లో యూనిఫాంల పంపిణీ

హుజూరాబాద్ రూరల్,జూన్13: మండలంలోని చెల్పూర్, కాట్రపల్లి స్కూళ్లల్లో విద్యార్థులకు గురువారం ఎంపీపీ ఇరుమల్ల రాణి-సురేందర్‌రెడ్డి యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. ఇక్కడ ఎంపీటీసీ అనిత-వెంకట్, హెడ్మాస్టర్లు అనురాధ, ప్రవీణ్‌కుమార్, టీచర్లు కుమార్, భిక్షపతి, నరసింహాచారి, అనిల్, రమేశ్, మమత, భవానీ ఉన్నారు.

15 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు

మానకొండూర్ రూరల్, జూన్ 13: కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు బుధవారం రాత్రి స్పెషల్ టీం పోలీసులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లపై దాడి చేవారు. మానకొండూర్ మండల పరిధిలోని లింగాపూర్, వెల్ది, వేగురుపల్లి గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా అవుతుందన్న సమాచారంతో పోలీసులు, మానకొండూర్ సీఐ మాదాసు రాజ్ కుమార్‌తో కలిసి దాడులు చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 15 ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

అర్బన్ క్రూజర్ టైజర్ ఆవిష్కరణ

అర్బన్ క్రూజర్ టైజర్ వాహనాన్ని ఆవిష్కరిస్తున్న డీటీసీ పురుషోత్తం

విద్యానగర్, జూన్ 13 : టయోటో కంపెనీకి చెందిన అధునాతన వాహనం అర్బన్ క్రూజర్ టైజర్‌ను గురువారం కాకతీయ టయోటో షోరూంలో డీటీసీ పురుషోత్తం ప్రారంభించారు. నూతన వాహనంలో విశాలమైన క్యాబిన్, ఆధునిక ఫీ చర్లు, ఇంధన సామర్థ్యం కలిగి ఉందన్నా రు. దీని ప్రారంభ ధర రూ. 7,73, 500 నుంచి రూ. 12,87,000 ధర ల్లో లభ్యమవుతుందన్నారు. ప్రస్తుత మైలేజ్ లీటర్‌కు 22. 08 కిలోమీటర్లు ఉందన్నారు. మధ్య, ది గువ తరగతి వాళ్లకు అందుబాటులో ఉందని, అతి తక్కువ డౌన్‌పేమెంట్‌తో లోన్ సదుపాయం ఉందని షోరూం ప్రతినిధులు తెలిపారు.

'పారమిత'లో ఘనంగా స్వాగత సభ

నృత్యం చేస్తున్న పారమిత టీచర్లు

కమాన్‌చౌరస్తా, జూన్ 13 : జిల్లా కేంద్రంలోని పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా పునఃప్రారంభ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా ఆధ్వర్యంలో నిర్వహించారు. వేసవి సెలవులకు ఆనందోత్సాహాలతో ముగింపు పలికిన విద్యార్థులు నూతన విద్యాసంవత్సరానికి తిరిగి రావడంతో పారమిత హెరిటేజ్ పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు నూతన విద్యాసంవత్సరంలో అడుగు పెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

మంత్రిని కలిసిన ఎల్ఎండీ నిర్వాసితులు

హౌసింగ్‌బోర్డుకాలనీ, జూన్ 13: హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను లోయర్ మానేరు డ్యామ్ ముంపు గ్రామాల నిర్వాసితులు కలిశారు. జీవో 98 ప్రకారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని లోయర్ మానేరు డ్యాం ముంపు నిర్వాసితులకు ఇరిగేషన్ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న విషయాన్ని మంత్రికి వివరించగా సానుకూలంగా స్పందించినట్లు ముంపు బాధితులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గంకిడి శ్రీనివాస్, సంతోష్, కందుల శ్రావణ్, మాజర్ అలీ, మంద శ్రీకాంత్ ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

తెలంగాణచౌక్,జూన్13: విధుల్లోని ర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గూడ కనుకయ్య డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవన్‌లో గురువారం అయన విలేకరులతో మాట్లాడారు. సదాశివపల్లెలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని, అల్గునూర్‌లో కుంట భూ మిని అక్రమించుకుంటున్నారని కలెక్టర్ ,తహసీల్దార్ ను ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడ చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కౌశిక్‌రెడ్డిపై విమర్శలు సహించం

- ఫైయాష్ స్కామ్‌పై మంత్రి పొన్నం ఎందుకు స్పందించడంలేదు?
- సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్‌నేత కొండాల్‌రెడ్డి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్ రూరల్, జూన్ 13: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని విమర్శిస్తే సహించబోమని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, సింగిల్‌విండో చైర్మన్ ఎడవల్లి కొండాల్‌రెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యేను విమర్శించేస్థాయి కాంగ్రెస్ నేత ప్రణవ్‌బాబుకు లేదన్నారు. గురువారం హుజూరాబాద్‌లోని బీఆర్ఎస్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. వారం నుంచి పాడి కౌశిక్‌రెడ్డి ఫైయాష్ కుంభకోణం జరుగుతుందని, మంత్రి పొన్నంకు వందల కోట్లు ముడుపులు ముట్టాయని చేసిన ఆరోపణలకు మంత్రి ఎందుకు స్పందిచ డంలేదన్నారు. నిబంధనలు పాటిస్తూ బూడిద తరలిస్తే తమకు అభ్యంతరంలేదన్నారు. కానీ నిబంధనలు పాటించినట్లయితే హుజూరాబాద్ నుంచి కాకుండా హుస్నాబాద్ మీదుగా ఎందుకు తరలిస్తున్నారని నిలదీశారు. సొంత ఊరిలో మెజార్టీ ఓట్లు తెచ్చుకొని ప్రణవ్ ఎమ్మెల్యేను అడ్డుకుంటామని చెప్పడం సిగ్గుచేటన్నారు. అవినీతిపరులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ నాయకులనే ఊర్లల్లో తిరుగనివ్వబోమని తేల్చిచెప్పా రు. ఇప్పటికైనా ప్రణవ్‌బాబు ఇష్టారాజ్యంగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గూడూరు ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు ఐలన్న, నాయకులు ఇరుమళ్ల సురేందర్‌రెడ్డి, అనిల్ యాదవ్, కొండ్ర నరే శ్, మిడిదొడ్డి అశోక్, ఎల్లయ్య, కన్నబోయిన తిరుపతి, మండ సతీశ్, వెంకటేశ్‌గౌడ్ ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీపీ చిలుక రవీందర్

చొప్పదండి,జూన్ 13: రైతులు వానకాలం సాగుకు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని వ్యవసాయశాఖ సంచాలకుడు జే రామారావు, ఎంపీపీ చిలుక రవీందర్ సూచించారు. గురువారం గుమ్లాపూర్ రైతు వేదికలో వానకాలం సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. పలువురు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు తగిన మోతాదులో ఎరువులు వాడుకోవాలన్నారు. విత్తనశుద్ధిపై దృష్టిసారించాలని కోరారు. పంటలకు వ్యాధులు వ్యాప్తిచెందితే వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ పురుగు మందులు పిచికారీ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారయణ, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, విస్తరణ అధికారి సాయిప్రసన్న రైతులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి

- నేడు రిటైల్ పెట్రోల్ పంపు ప్రారంభం
- సింగిల్‌విండో చైర్మన్ మల్లారెడ్డి

మాట్లాడుతున్న చైర్మన్

చొప్పదండి,జూన్13: రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతోనే చొప్పదండి సింగిల్‌విండో అభివృద్ధి చెందిందని సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1952లో కల్లెం మల్లారెడ్డి స్థాపించిన సంఘం దినాదినాభివృద్ధి చెందిందన్నారు. రూ. 2.56 కోట్ల నికర లాభం ఆర్జిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందని చె ప్పారు. సంఘ సభ్యులకు వ్యవసాయ రు ణాలు అందించడంతో పాటు మెరుగైన సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. గత యాసంగిలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. 2003లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు లాభాల బాటలో ప యనిస్తున్నదన్నారు. ఇప్పుడు ఈ పంపును రిటైల్ అవుట్‌లెట్‌గా మారుస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ పెట్రోల్ పంపును ప్రారంభించనున్నారని వెల్లడించారు. రైతులు తరలిరావాలని కోరారు.

పెండింగ్ పనులు ప్రారంభించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పలువురు కార్పొరేటర్ల వినతి

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కార్పొరేటర్లు

కార్పొరేషన్ జూన్ 13: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికలకు మందు చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని గురువారం కార్పొరేటర్లు హైదరాబాదులో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేలా చూడాలని కోరారు. సీఎం అస్యూరెన్స్ నిధులు రూ. 130 కోట్లతో చేపట్టిన పనులను వెంటనే ప్రారంభిం చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, నాయకులు మెండి చంద్రశేఖర్, శ్రీనివాస్, అంజన్‌కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు అండగా చొప్పదండి ఎమ్మెల్యే

కలెక్టర్‌కు పెన్నులు, బుక్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యం

కమాన్‌చౌరస్తా, జూన్ 13 : పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఆలోచనతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జూన్ 5న తన పుట్టినరోజు సందర్భంగా తన దగ్గరకు వచ్చే వారికి శాలువాలు, బొకేలు, కేకులకు బదులు నోట్ బుక్స్, పెన్నులు తీసుకురావాలని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు వేలాది విలువ గల నోటుబుక్స్, పెన్నులు బహుకరించారు. దీంతో వాటిని పేద విద్యార్థులకు అందజేయాలని సంకల్పించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం వాటన్నింటినీ జిల్లా కలెక్టర్ చాం బర్ కు తీసుకొచ్చి జిల్లా కలెక్టర్ పమేలా స త్పతికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో జనార్దన్‌రావు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పీఈసెట్

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ వీసీ

కమాన్‌చౌరస్తా, జూన్ 13 : శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2024 (టీజీ పీఈసెట్-24) గురువారం ముగిసింది. చివరి రోజు ఉదయం 6.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మహిళా అభ్యర్థులకు శారీరక సామర్థ్య, క్రీడానైపుణ్య పరీక్షలు నిర్వహించినట్లు పీఈ సెట్ కన్వీనర్ ఆచార్య రాజేశ్ కుమార్ తెలిపారు. ఈ పోటీలను ఎస్‌యూ మాజీ వీసీ ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల, పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య లక్ష్మీకాంత్ రాథోడ్ ప్రారంభించగా, 345 మహిళా అభ్యర్థులు హాజరయ్యారు. అందులో 243 బీపీ ఈడీ, 102 డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షల్లో పాల్గొన్నారు. చివరి రోజు మహిళా అభ్యర్థులకు 100 మీటర్లు, 400 మీటర్లు, షాట్‌పుట్, లాంగ్ జంప్, హై జంప్, ఒక విభాగంలో నైపుణ్య పరీక్ష నిర్వహించారు. ఇక్కడ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ ఆచార్య జే ప్రభాకర్‌రావు, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ నజీముద్దీన్ మునావర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీ ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎంకు '104' వాహన ఉద్యోగుల వినతి

విద్యానగర్, జూన్ 13: తమ సమస్యలు పరిష్కరించాలని '104' వాహన ఉద్యోగులు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే సత్వనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌ను కలిసి విన్నవించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాస్వాడ ప్రకాశ్ తెలిపారు. కలిసిన వారిలో పరశురాం, ప్రవీణ్ కుమార్ రమేశ్, కృష్ణ, నవీన్ కుమార్, ఖలీం, రవి తదితరులు ఉన్నారు.

ఇంగ్లిష్ టీచర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కొత్తపల్లి, జూన్ 13 : మండలంలోని ఎలగందుల ఆదర్శ పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్ కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వీ సరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఏ ఇంగ్లిష్‌లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణతతో పాటు బీఈడీ డిగ్రీ కలిగి ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తిగలవారు ఈ నెల 15న ఉదయం 10 గంటలకు పాఠశాలలో హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ భూమి సర్వే చేసి హద్దుల ఏర్పాటు

కరీంనగర్ రూరల్: జూన్ 13: బొమ్మకల్‌లోని సర్వే నంబర్ 593లో 21 గుంటల, సర్వే నంబర్ 604లో 15 గుంటల స్థలాన్ని రెవెన్యూ సర్వేయర్ సంతోష్ గురువారం సర్వే చేశారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేశారు. ఈ స్థలాన్ని పలువురు కబ్జా చేశారని గత సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో గ్రామానికి చెందిన దొమ్మాటి బాబు ఫిర్యాదు చేశాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేశారు. హద్దు రాళ్లను ఎవరైనా తొలగిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

నేడు రక్తదాన శిబిరం

హుజూరాబాద్ రూరల్,జూన్13: హుజూరాబాద్ ప్రాంతీయ దవాఖానలో శుక్రవారం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. యువ త స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు.

బీసీ సంఘం ప్రధాన కార్యదర్శిగా సంజయ్

శంకరపట్నం, జూన్ 13: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొలంగూర్‌కు చెందిన జక్కని సంజయ్‌కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో గురువారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన్ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ క్రిష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ గుజ్జ క్రిష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణకు సంజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

19న వారసంత వేలం

శంకరపట్నం, జూన్ 13: కేశవపట్నం వారసంత నిర్వహణకు ఈ నెల 19న వే లంపాట నిర్వహిస్తున్నామని ఎంపీడీవో, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య తెలిపారు. ఉదయం 10 గంటలకు కేశవపట్నం గ్రామ